

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 30, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


జిల్లాలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల

## ఎన్నికలు సవ్యంగా నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుమిదిని



*నల్గొండ జిల్లా బ్యూరో*

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుమిదినికి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుమిదిని మిగతా 3లో

## రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే

- మాజీమంత్రి ఏకాకైండు, మతి భ్రమించి మాట్లాడుతున్నాడు
- జగదీశ్ రెడ్డిని గొల్లగూడ ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలి
- బిఆర్ఎస్ ది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర
- ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు బాసటగా 24 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీదని ఎమ్మెల్సీ, నల్లగొండ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ చెప్పారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన బిఆర్ఎస్ అలియాస్ టిఆర్ఎస్ బాకీ వడ్డీ కార్డు విడుదల చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ఎస్సీలకు, మూడెకరాలు, రైతులకు రుణమాఫీ ఐదు సంవత్సరాల వడ్డీ, నిరుద్యోగులకు 3000, డబుల్ బెడ్ రూమ్‌ల బాకీ కార్డులు ఉన్నాయని మండిపడ్డారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని గొల్లగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే అడ్మిట్ చేయాలని, ఏకాకై, అధికారం లేకపోవడంతో సోయి లేకుండా, మతిభ్రమించి మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. తిప్పర్తిలో బిఆర్ఎస్ ఆరు గ్యారెంటీలపై విడుదల చేసిన కార్డుపై నల్లగొండ సెంటర్లో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని, అభివృద్ధిని చూసి, కళ్ళు లేని కబోదిలా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఓర్వలేక విమర్శించడం, దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ అభివృద్ధి పథంలో ముందుకు ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు.అన్ని ప్రాజెక్టులను పెండింగ్ పెట్టిన ఘనత మీ కెసిఆర్‌దని, కాలేశ్వరం పేరు మీద లక్షల కోట్లు దోచుకున్నది వాస్తవం కాదా..అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని,మీరు ధర్నా చౌకులు ఎత్తేస్తే తిరిగి మేమే ధర్నా చౌక్ ఏర్పాటు చేశామని తెలిపారు. నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందని, ఇద్దరు మంత్రులు ఎమ్మెల్యేలతో సహా కాంగ్రెస్ పార్టీ పని తనాన్ని మిగతా 3లో

పేటలో.. పోలీసు వాహనాల

## స్పేర్ పార్ట్స్ అమ్మకాలు..!

ముందే డబ్బులు ఇవ్వాలంటూ కార్ డెకర్స్ యజమానితో ఒప్పందం

అమ్ముడుపోయాకే డబ్బులు ఇస్తానన్న ఓ కార్ డెకర్స్ యజమాని

అలా కుదరదంటూ డెకర్స్ యజమానిని బెదిరింపులకు గురిచేస్తున్న షాడో పోలీస్ బాస్

రూ.లక్షల్లో గోల్‌మాల్, తనతో కానిస్టేబుల్‌గా ఎంపికైన వ్యక్తితో దందా సాగిస్తున్న వైనం

ఫిర్యాదు అందినా షాడో పోలీసు బాస్‌పై చర్యలకు వెనుకడుగు

సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్29, మేజర్‌న్యూస్, జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలకు ఎలాంటి మరమ్మతులు ఉన్నా ఎంటీవో విబాగం నుంచి స్పేర్‌పార్ట్స్ సరఫరా చేసి మరమ్మతులు చేయాల్సి ఉంటుంది.. కానీ పోలీసు వాహణాలకు మరమ్మతులు వచ్చినప్పుడు సంబంధిత ఎస్‌హెచ్‌వోలు షాడ్ పోలీస్ బాస దష్టికితీసుకెళ్లిన స్పందించడం లేదు. స్పందించకపోవడంతో పాటుగా ఏదైనా ఉంటే పై అధికారికి చెప్పుకోండంటూ హుకుం జారీ చేస్తున్నారు. పై అధికారికి సదరు సీఐ, ఎస్ఐలు చెప్పుకోలేక సొంత ఖర్చులతో తమ పోలీస్‌స్టేషన్లకు కెటాయించిన పోలీసు వాహనాలకు మరమ్మతులు చేయించుకుని అప్పుల పాలవుతున్నారు.

***జోరుగా పోలీస్ స్పేర్ పార్ట్స్ అమ్మకాలు..***

రాష్ట్ర పోలీసు ట్రాన్స్‌పోర్టు విభాగం నుంచి సూర్యాపేట జిల్లా కు సంబంధించిన పోలీసు వాహనాలకు కెటాయించిన స్పేర్‌పార్ట్స్‌ను అమ్మేస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. ఈ తంతు గత సంవత్సరకాలంగా నడుస్తున్నప్పటికీ ఆ వైపు కన్నెత్తి చూసే అధికారి లేకపోవడంపై శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ముక్కున వేలేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఆ పోలీస్ బాస్‌ను ఎవరు ప్రశ్నించేవారు లేరన్న అరాచకంతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయిందన్న ప్రచారం జోరుగా సాగుతుంది.

***కార్ డెకర్స్ యజమానికి బెదిరింపులు..***

2018లో షాడో పోలీస్‌బాస్‌తో కలిసి కానిస్టేబుల్‌గా ఎంపికై శిక్షణ పూర్తిచేసుకున్న ఓ కానిస్టేబుల్‌ను తన విభాగంలో నియమించుకుని పోలీసు వాహనాల స్పేర్‌పార్ట్స్ అమ్మకాలకు పాల్పడుతూ పోలీసు శాఖ పరువును బజారుకీడిస్తున్నారు. అయితే ముందుగానే వాహనాల స్పేర్ పార్ట్స్‌ను జిల్లా కేంద్రంలోని ఓ కార్‌డెకర్స్‌కు అమ్మేసినట్లు ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. అమ్మిన స్పేర్ పార్ట్స్ కు సంబంధించిన డబ్బులు డెకర్స్ యజమాని సదరు షాడో పోలీస్‌బాస్‌కు సకాలంలో ఇవ్వకపోవడంతో డెకర్స్ యజమానిపై గత నెల రోజుల క్రితం బెదిరింపులకు దిగినట్లు ఆరోపణలు ఊపందుకున్నాయి. ఆ విభాగానికి సంబంధించిన ఓ కానిస్టేబుల్ పోలీసు ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లినా షాడో పోలీసు బాస్‌పై చర్యలు తీసుకునేందుకు జంక్కుతున్నారు.

***ఎస్‌హెచ్‌వోల పై కన్నెర్ర చేస్తున్న షాడో పోలీస్‌బాస్..***

తమ పోలీసు వాహనాలకు డ్రైవర్లు అవసరం ఉందని ఎస్‌హెచ్‌వోలు ఫోన్ చేసి మొరపెట్టుకున్నా వారిపై కన్నెర్ర చేస్తున్నారు. ఊరికే ఫోన్ చేసి తనను సతాయించవద్దని.. ఏదైనా ఉంటే సొంత ఖర్చులతో ప్రయివేటు డ్రైవర్లను పెట్టుకోండంటూ ఉచిత సలహాలు ఇస్తూ ముందుకు సాగుతున్నారు. అయితే పోలీసు వాహనాలకు హోంగార్డులు, కానిస్టేబుళ్లు డ్రైవర్లుగా పనిచేయాల్సి ఉంది. కానీ వాహనాలకు సరిపడా డ్రైవర్లు అందుబాటులో ఉన్నప్పటికీ కావాలని ఎస్‌హెచ్‌వోలకు డ్రైవర్లను పంపకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న రన్న ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి.

## 'స్థానిక' పోరుకు మోగిన ఎన్నికల నగారా

- ఎన్నికల షెడ్యూల్ విడుదల
- అక్టోబర్ 9న తొలి దశ నోటిఫికేషన్
- మొదట ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొదలైన ఎన్నికల సందడి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*




తెలంగాణలో ఎన్నో రోజులుగా వేచి చూసిన ఎన్నికల సందడి రానే వచ్చింది. స్థానిక సంస్థల్లో యుద్ధానికి తెరలేచింది. గ్రామపంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. తెలంగాణలో పెద్ద పండుగ తర్వాత పెద్ద రాజకీయ సమరానికి ముహూర్తం ఖరారు చేసింది ఎన్నికల సంఘం. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎన్నికల సందడి నెలకొంది. మొదట ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీలో ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 71 జెడ్పిటిసిలు, 761 ఎంపీటీసీల ఎన్నికలు జరగనున్నాయి. నల్గొండ జిల్లాలో 31 జెడ్పిటిసిలు, 278 ఎంపీటీసీ స్థానాలతో పాటు 844 గ్రామపంచాయతీలో ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 23 జెడ్పిటిసి, 255 ఎంపీటీసీ, 475 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పిటిసి, 178 ఎంపీటీసీ 427 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పిటిసిలకు అక్టోబర్ 9న నామినేషన్ 23న పోలింగ్, రెండో విడత 13 నామినేషన్ 27న పోలింగ్ జరగనున్నది. అనంతరం గ్రామపంచాయతీలకు అక్టోబర్ 17న నామినేషన్ 31న పోలింగ్ అదే రోజు ఫలితాలు, రెండో విడత 21 నామినేషన్ నవంబర్ 4న పోలింగ్ ఫలితాలు, మూడో విడత 25న నామినేషన్ నవంబర్ 8న పోలింగ్ అదే రోజు ఫలితాలు వెలవడం ఉన్నాయి. అయితే నవంబర్ 11న ఎంపీటీసీ జెడ్పిటిసి కౌంటింగ్ తో ముగుస్తుందనిఎన్నికల కమిషనర్ తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్నికల నగరం మోగడంతో ఆశావాహులు రాజకీయ మిగతా 3లో

సూర్య



# మదర్ డెయిరీ డైరెక్టర్ భాస్కర్‌ను అభినందించిన కేటీఆర్



రాజపేట, మేజర్‌న్యూస్ : మదర్ డెయిరీ డైరెక్టర్‌గా విజయం సాధించిన సంధిలా భాస్కర్ గౌడ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి మెజార్టీతో విజయం సాధించిన భాస్కర్ గౌడ్‌ని కేటీఆర్ అభినందించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని భాస్కర్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలమణి, గుంటి మధుసూదన్ రెడ్డి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, కొండ రాజు గౌడ్, బొంగొని ఉప్పలయ్య, రాములు నాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న డీమార్ట్ యాజమాన్యం







మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో హనుమాన్ పేట దగ్గర ఫ్లైఓవర్ దగ్గర డి మార్ట్ వారు ప్లాస్టిక్ కవర్లు వేస్టేజ్ కవర్లు పాత చెప్పులు ప్యాకేజీ, చెత్త చెదారం డి మార్ట్ ముందర వేయడం వల్ల మురుగునీరు పోకుండా అడ్డుపడి వర్షపు నీరు రోడ్డు మీదకు వస్తున్నది కావున డీమార్ట్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని సామాజికవేత్త బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ విలేకరుల సమావేశంలో కోరారు. మురికి నీరు డీమార్ట్ దగ్గర నుంచి ఫ్లైఓవర్ దాకా నిలిచిపోయి వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగింది ఒక లారీ కూడా ఆ గుంతల్లో ఇరికి రోడ్డు డ్యామేజ్ అయింది కావున తప్పకుండా యుద్ధ ప్రాతిపదికన డీమార్ట్ యాజమాన్యం వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# చిలుకూరు జవాన్‌కు పదవి విరమణ శుభాకాంక్షలు





చిలుకూరు, మేజర్‌న్యూస్ : సుదీర్ఘ సేవలకు వీడ్కోలు పలకనున్న ఆర్మీ జవాన్ చిలుకూరు ముద్దుబిడ్డ బెల్లంకొండ రవి 20 సంవత్సరాల పాటు దేశ రక్షణకు సేవలందించిన భారత సైనికుడు ఆపరేషన్ సింధూర్లో పంజాబ్‌లోని ఫిరోజ్పూర్ సరిహద్దుల్లో పాల్గొన్న చిలుకూరు జవాన్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామానికి చెందిన బెల్లంకొండ రవి సన్నాఫ్ వేలాద్రి తన బాల్యం ఫస్ట్ క్లాస్ - 7 క్లాస్ వరకు చిలుకూరు నవభారత్ స్కూల్లో 1992-98 8వ తరగతి నుండి 9వ తరగతి వరకు చిలుకూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 1998-2000 అదేవిధంగా 10వ తరగతి కోదాడలో ప్రగతి విద్యానికేతన్ 2020-2021 ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం మండల సహకార జూనియర్ కాలేజ్ కోదాడ డిగ్రీలో ప్రథమ సంవత్సరం జాయిన్ అయ్యే సమయంలో దేశం మీద ప్రేమ అభిమానంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో2003 సంవత్సరంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొని మొదటి సెలక్షన్లో సెలెక్ట్ అయ్యాడు మహారాష్ట్రలో హేమానగర్‌లో ట్రైనింగ్31-72005న జాయిన్ అయ్యాడు తన మొదటి పోస్టింగ్ పంజాబ్‌లో ఫిరోజ్పూర్ తర్వాత2006 నుండి2009 వరకు జమ్మూలో సత్ వారిలో తర్వాత2011 జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ లోని బద్గం తర్వాత 2011 నుండి2014 వరకు పంజాబ్ గురుదాస్పూర్ 2015 నుండి 18 వరకు పంజాబ్ లోని మిర్దాల్ (హిమాచల్ ప్రదేశ్ బోర్డర్) 2018 నుండి 2020 వరకు మహారాష్ట్రలో ట్రైనింగ్ సెంటర్ అహ్మదా నగర్ తర్వాత 2020 నుండి 23 వరకు పంజాబ్లో బాదంతి 2023 ఫిబ్రవరి 25వ తారీకు నుండి సెప్టెంబర్ రెండవ సెప్టెంబర్ 2 తారీకు వరకు తారీకు 2025 వరకు పంజాబ్ నాలుగు తొమ్మిది 2025 నుండి 30-9-2025 అహ్మదా నగర్ డ్యూటీలో దేశ రక్షణకై మన భారతదేశంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్రాల సరిహద్దుల్లో సేవలు అందించి 30-9-2025 తారీకు సుదీర్ఘ సేవకు వీడ్కోలు పలుకుతున్నాడు. 22 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో తను సాధించిన మెడల్స్ స్పెషల్ సర్వీస్ మెడల్ సురక్ష4-4-2007లో వచ్చింది. హయార్టీ ట్యాడ్ మెడల్ 5-7 2010 సైన్యాసేవ మెడల్ జమ్మూకాశ్మీర్ 6-1-2011, 9 సంవత్సరాల లాంగ్ సర్వీస్ మెడల్ 6-10-2012 75 ఇండిపెండెన్స్ మెడల్15-8-2022 20 సంవత్సరాల లాంగ్ సర్వీస్ మెడల్6-10-2023 తను సాధించిన మెడల్స్ ప్రమోషన్స్ 2011, 2016, 2019, 2021 విధంగా 22 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో చివరగా ఆపరేషన్ సింధూర్లో కూడా పాల్గొన్నానని అని ఆయన తెలిపారు. ఇలాంటివి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని తను సాధించిన మెడల్స్ ప్రమోషన్స్ నాకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన చెరువులైన పందిర్లపల్లి పల్లి పెద్ద చెరువు, చిన్న చెరువులను 6 కోట్ల 60 లక్షల రూపాయలతో చెరువుల మరమ్మత్తు పనులకు 15 ఫైనాన్స్ జనరల్ ఫండ్స్ కింద 6 కోట్ల 80 లక్షలు రూపాయల నిధులతో మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల నూతన డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులు ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో 93కోట్ల రూపాయలతో నూతన వాటర్ సప్లై పనులు ప్రారంభించాము. తద్వారా 6800 నూతన హౌస్ సర్వీస్ కనెక్షన్స్ ఇస్తాము. 20 కోట్లతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తున్నాము పనులు కొనసాగుతున్నాయి. అలాగే 171 కోట్లతో 136 కిలోమీటర్స్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణాలు చేయడం జరుగుతుంది. టియుఎఫ్ ఐడిసి ఫండ్స్ ద్వారా 93 కోట్లతో సీసీ రోడ్స్, టాకా రోడ్డు, వెడల్పు పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్ఆర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు 50 మంది చిన్న గౌరాయపల్లిలో ఏడు రోజులపాటు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం నిర్వహించారు. స్వచ్ఛ భారత్, చెట్లు నాటడం,మురికికాలువలు శుభ్రం చేయడం, రహదారులపై గుంతలు పూడ్చడం, మూఢనమ్మకాల నిర్మూలన,విద్య అవసరంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలపై సర్వే నిర్వహించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ గౌడ్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల క్రమశిక్షణ, నిబద్ధతను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చైర్మన్ కమటం రమేష్ మాట్లాడుతూ సేవాహి పరమో ధర్మః సమాజానికి సేవ చేయడమే గొప్ప ధర్మం అని పేర్కొన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సంధిలా రాజు, సింగం అనిల్ కుమార్, గ్రామస్తులు చింతపండు ప్రభాకర్, కీసరి వెంకటేష్, ఆడెపు నవీన్, సూర శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వాకిటి భాను, కారో కార్ సత్యనారాయణ,సిబ్బంది చల్లూరు భాను పాల్గొన్నారు.



# బుదేవమ్మ మృతి బాధాకరం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః బుదేవమ్మ మృతి బాధాకరమని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా,19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్‌లు అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డు శ్రీనగర్‌కాలనీకి చెందిన పిల్లుట్ల బుదేవమ్మ ఆకస్మీకంగా అకాల మృతి పట్ల వారు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రమ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 22 ఏళ్లకే డియస్పీగా పోలీస్ కొలువు సాధించిన రాహుల్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని కట్టవారిగూడెం గ్రామానికి చెందిన ఓ విద్యా కుసుమం చిన్న వయస్సులోనే పెద్ద కొలువు సాధించి ప్రతిభను చాటాడు.వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ సరిత ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఇరువురు దంపతులకు చెందిన కుమారుడైన దాసరి రాహుల్ నిజాం కళాశాలలో డిగ్రీ చదువుతూనే మధ్యాహ్నం సమయంలో సివిల్స్ ప్రిపేర్ కావడం జరిగింది. 2023లో డిగ్రీ పూర్తి చేసుకుని సిఎం రేవంత్‌రెడ్డి 2024లో విడుదల చేసిన గ్రూప్ -1 నోటిఫికేషన్ ద్వారా గ్రూప్ -1కి దరఖాస్తు చేయగా దాన్ని సాధించాలనే లక్ష్యంతో కేవలం తక్కువ సమయంలో కష్టపడి తన లక్ష్యాన్ని సాధించడం జరిగింగి. ఈ లక్ష్య సాధనలో 471 మార్కులతో రాష్ట్రస్థాయిలో 220 ర్యాంకుతో డియస్పీగా ఉద్యోగం సాధించాడు. రాహుల్ తాతఅమ్మమ్మ నేరేడుచర్ల పట్టణానికి చెందిన రాజకీయ నాయకులు చింత మల్ల సైదులుకోటేశ్వరమ్మ ప్రోత్సాహంతో, తల్లిదండ్రులు, మేనమామ చింతమల్ల రాంబాబు మార్గదర్శకత్వంలో రాహుల్ డియస్పీగా ఉద్యోగం సాధించడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఎన్నికలు సవ్యంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలియజేస్తూ జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ఆదేశించిన ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18, రెండవ విడతన చండూరు, మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీలు, రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 996 బ్యాలెట్ బాక్స్‌లు అవసరం ఉన్నాయని, ఎన్నికలపై ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 30న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించానున్నామని, ఎన్నికల సందర్భంగా ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ తప్పకుండా, కచ్చితంగా అమలు చేసే విధంగా సంబంధిత అధికారులు అందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలీస్ పరంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడమే కాకుండా, ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను పటిష్టం చేస్తామని ,కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఏసీపి మౌనిక, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి,రమణారెడ్డి, శ్రీదేవి, డిఈఓ బిక్షపతి, ఆర్డీవో లావణ్య, అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే

(మొదటిపేజీ తరువాయి)

నల్లగొండ ప్రజలు మెచ్చుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ ముందుకెళ్తుందని,కొన్ని గ్యారెంటీలు అమలు కాకపోవటం టిఆర్ఎస్ చేసిన అప్పులే ముఖ్య కారణమని తెలిపారు.రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు.ఈ సమావేశంలో నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్థానిక' పోరుకు మోగిన ఎన్నికల నగారా

(మొదటిపేజీ తరువాయి)

నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. జెడ్పిటిసి ఎవరు....? ఎంపీటీసీ ఎవరిని బరిలో ఉంచాలో గ్రామాలలో మంతనాలు జరుగుతున్నాయి. ఇక గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిని ఎవరు ఎన్నుకోవాలి... వార్డు మెంబర్‌కు ఏ అభ్యర్థిని బరిలో ఉంచాలనే దానిపై గ్రామాల్లో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఏదేమైనప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు ఎన్నికల షెడ్యూలు ప్రకటించడంతో ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆశావాహులు సిద్ధమవుతున్నారు. ఇప్పటినుండే ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. అటు ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై ఓటర్లలో చర్చలు మొదలయ్యాయి దీంతో నెల రోజులపాటు గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొననుంది.

# ఘనంగా చండీ బోనాల ఉత్సవాలు



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః నార్కెట్‌పల్లి పట్టణంలోని సోమవారం శివాజీనగర్‌లోని చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో చండి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నవరాత్రులలో భాగంగా 7వ రోజు చండి అవతరంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్దుల రాజేష్, నడింపల్లి ఉదయ్, నడింపల్లి శ్రవణ్‌కుమార్, అమనగంటి అరుణ్, తెల్ల పూర్ణచందర్, ఆమనగంటి గోపినాథ్, చెదురుపల్లి ప్రవీణ్, దూదిమెట్ల శ్రవంతి, రాధారపు విజయలక్ష్మి, మంగమ్మ, దుబ్బాక అరుణ్, జెనిగె శివమణి, రాకేష్, తారున్ పాల్గొన్నారు.

# దివిస్ సేవలు అభినందినీయం

## - మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు నిధులు వెచ్చించి సేవలందిస్తున్న దివిస్ యాజమాన్యంకు మున్సిపల్ కమిషనర్ గుప్త వెంకటారామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పరిధి కొత్తపేట రెండో వార్డులో దివిస్ సౌజన్యంతో రూ॥ 5,36,000లతో గ్రామ ప్రజలకు ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి చేతుల మీదగా ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివిస్ యాజమాన్యం కల్పించిన ఆర్ఓ ప్లాంట్‌ను కొత్తపేట కాలనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో, పట్టణంలోమౌలిక వసతుల కల్పనకు అనేక నిధులని కేటాయించి సేవలందిస్తున్న దివిస్ యాజమాన్యంకు కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, లైజనింగ్ ఆఫీసర్ బి కిషోర్ కుమార్, బి గోపి, జి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ జిల్లా అధ్యక్షులుగా ఎర్ర రాంబాబు



నాగారం, మేజర్‌న్యూస్ ః బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షులుగా నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన ఎర్ర రాంబాబు నియమితులయ్యారు. బహుజన సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ అతార్ సింగ్‌రావు మాజీ ఎమ్మెల్సీ యూపి సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ సురేష్ ఆదేశాల మేరకు స్టేట్ కోఆర్డినేటర్లు బాలయ్య, దాగిల దయానంద రావు, నిషాని రామచందర్, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం, శేఖర్ నియమాకాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్ది కాల ప్రయాణంలో బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణానికి మహనీయుల ఆలోచన విధానాన్ని ఆచరణాత్మకంగా ముందుకు తీసుకెళ్తూ సామాజిక పరివర్తన ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నందుకు గాను కాన్సిరాం మిషనరీ మూమెంట్‌ను సూర్యాపేట జిల్లాలో ప్రతి గ్రామంలో నాయకులను తయారు చేసే బాధ్యత నాపై ఉంచిన బహుజన సమాజ్ పార్టీ ఆదినాయకత్వానికి సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఈ స్థాయికి రావడానికి సహకరించిన ఉద్యోగస్తులు, విద్యావంతులు, సూర్యాపేట జిల్లా బహుజన సమాజ్ పార్టీ నాయకులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో పార్టీని అన్ని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకెళ్తానని ఈ సందర్భంగా అన్నారు.

# పోలీసు సిబ్బంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ః ఎస్పీ

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : పోలీసు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సబ్సిడరీ పోలీసు క్యాంటిన్ కాప్స్ మార్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మార్ట్‌లో ఆయన వస్తువులు కొనుగోలు చేసి మార్ట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్పీ రవిందర్‌రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, ఎస్‌బీ సీఐ రామారావు, ఆర్ఎస్ఐలు సాయిరాం, సురేష్‌లు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రామచంద్రం మరణం పార్టీకి తీరని లోటు

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కామ్రేడ్ సీనియర్ నాయకుడు ఐతగోని రామచంద్రం మరణం పార్టీకి తీరని లోటను శాసనమండలి సభ్యుడు కామ్రేడ్ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం ఆయన మండలంలోని ఖుదాబక్షపల్లి గ్రామంలో రామచంద్ర దశదిన కార్యక్రమంలో నెల్లికంటి సత్యం హాజరై స్థూపాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖుదాబక్షపల్లి గ్రామ శాఖ సీనియర్ నాయకులు కామ్రేడ్ అయితగోని రామచంద్రం పోలీసుల నిర్బంధం జైల్లు గొడవలు ఎన్ని ఎదురైనా కరుడుగట్టిన కమ్యూనిస్టువాదిగా త్యాగం చేశారన్నారు. పార్టీకి సంబంధించిన నాయకులు రాజకీయంలో కీలక పాత్ర పోషించడంలో ప్రముఖ పాత్ర పోషించినట్లు వారు తెలిపారు. రామచంద్రంతో ఉన్న గత స్మృతులను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ శిరగోని బలరాం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు చెల్లం పాండురంగారావు, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, బిక్షం రెడ్డి, కళ్లెం యదిరెడ్డి, ఆకుల రఘుమయ్య, ఎరుకలి నిరంజన్, ఇస్కిల్లా మహేందర్ గ్రామశాఖ కార్యదర్శి మేతరీ యాదయ్య, పొట్ట అశోక్, ఎరుజాల మహేందర్, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః నార్కెట్‌పల్లి మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్



ఆవరణలో ఉన్న శివాలయంలో అమ్మవారు సరస్వతి అవతారంలో పూజలందు కున్నారు. ఆలయ ప్రధాన పూజారి నిడిగొండ భగవాన్‌శర్మ కళ్యాణితో కలిసి పూజలు నిర్వహించారు. అమ్మవారికి సప్తహారతులు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. శివాలయానికి యాద వెంకన్న, హనుమాన్ దేవాలయానికి గ్రానైట్ బండలు చుట్టూ జిందాల మిల్స్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ, ఆలయ కమిటి సభ్యులు జెరిపోతుల పద్మ, తెలుసురి సత్తెమ్మ, లక్ష్మి, రజిత, దుర్గా, సుజాత, మాధవి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

***రాజపేట :*** రాజపేట మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరక్క పూలతో బతుకమ్మ పేర్చి మహిళలు వాడవాడల బతుకమ్మ ఆడారు. అనంతరం పోయిరా బతుకమ్మ మళ్ళీరా బతుకమ్మ అంటూ స్థానికంగా ఉన్న చెరువులలో బతుకమ్మ ను నిమజ్జనం చేశారు. మహిళలు ఒక్కరికొకరు వాయనాలు చిపించుకున్నారు.

***సూర్యాపేట ః*** జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం మహిళలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సతీమణి గుంటకండ్ల సునిత, మహిళలు పెద్ద ఎత్తున బతు కమ్మ వేడుకలు నిర్వహించారు. అలాగే టూరిజం చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి నివాసం లో సతీమణి లావణ్య ఆధ్వర్యంలో వేడుకలు చేశారు. అనంతరం మహిళలు సద్దుల చెరువు సమీపంలో బతుకమ్మ ఆటలు పాటలు పాడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



***తుంగతుర్తి ః*** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు మహిళలు ఇష్టపడే పండుగ బతుకమ్మ. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగలో భాగంగా తంగేడు పూలు, బంతి చామంతి గులాబి పూల సమ్మేళనంతో మహిళలు కలిసి బతుకమ్మను పేర్చి మహిళలకు ప్రత్యేకంగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి మహిళ ఇష్టపడే పండుగ బతుకమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రమే, బతుకమ్మ పండుగ ఖ్యాతి ప్రపంచాన్ని చాటిందని అన్నారు.

***మిర్యాలగూడ టౌన్ :*** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీక బతుకమ్మ



అని పూలను పూజిస్తూ మన సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను తెలంగాణలో అంగరంగ వైభవంగా ఆనందోత్సవాలతో జరుపుకుంటారని మాజీ ఎంపీపీ పాదూరి గోధవర్ధన అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని 13వ వార్డు భాగ్యనగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలను కాలనీ వాసులతో కలిసి సోమవారం ఘనంగా జరుపుకోన్నారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాదూరు గోవర్ధన మాట్లాడుతూ పల్లెకు కొత్త అందాన్ని తీసుకువచ్చే పూల పండుగ బతుకమ్మ పండుగ తీరక పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులంతా ఒకే చోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ అని వారు అన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం తెలంగాణలో మహిళలందరూ రంగురంగులతో బతకమ్మను పేర్చి ఆడుకునే పెద్ద పండగ బతుకమ్మ పండగ అని పువ్వులనే దేవునిగా భావించి బతకమ్మ పండగ మహిళలంతా కలిసి ఆడుతారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తిరుమలగిరి స్వర్ణలత, వజ్రం, మహిళలు ఇందిర శైలజ, హేమలత, వనజాత సూర్యమ్మ నాయకులు సువర్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు బతుకమ్మ సంబరాలు



ప్రత్యేకం, అందులో భాగంగా సోమవారం కొండకింద వైకుంఠం ద్వారం వద్ద ఆర్యవైశ్య మహిళా మణులు సద్దుల బతుకమ్మతో ఆటలాడారు. మొత్తం 9 రోజులు ఈ బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు. తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండకింద వైకుంఠ ద్వారం వద్ద, స్థానిక ఆర్యవైశ్య మహిళా మణులు బతుకమ్మను పేర్చి ఆటలాడారు. దేశంలో ప్రత్యేకం తెలంగాణా రాష్ట్ర బతుకమ్మ సంబరాలు, ఇప్పుడు ఉన్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయినప్పటి నుండి ఈ సంబరాలు ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు బతుకమ్మ చీరలు కూడా ఇవ్వడం గమనార్హం, ఈ బతుకమ్మ పండుగ కుల మత చిన్న పెద్ద తేడాలు లేకుండా అందరూ జరుపుకుంటారు. అనంతరం బతుకమ్మను చెరువుల్లో, కుంటల్లో వదిలిపెట్టి, మహిళలు గౌరమ్మను కొలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ సంఘం అధ్యక్షులు తడక వెంకటేష్, ఎలకంటి మోహన్, పోకల లక్ష్మీనారాయణ, రంగసత్యం, పోకల రాము, లింగ సత్యనారాయణ, రంగా రేణుక, ఎలకంటి స్వప్న తదితర ఆర్యవైశ్య మహిళా మణులు పాల్గొన్నారు.

***నూతనకల్ :*** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో





సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ భాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మలను బతుకమ్మ ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి బతుకమ్మల నిమజ్జనం కొరకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని స్థానిక రామలిం గేశ్వర స్వామి దేవాలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మ న్ ఊరే లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ కాం గ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాలకు, దేవాల యాలకు పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. బతుకమ్మ వేడుకలలో వందలాదిమంది మహి ళలు పాల్గొన్నారు. మహిళలు, బంధువులు రాకతో గోడకొండ్ల, మాల్ మార్కెట్లో పండుగ వాతావ రణం నెలకొన్నది. బతుకమ్మ ఆడడానికి వచ్చిన మహిళలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామాతను దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ పెద్దలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు ఉన్నారు.



తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం ఆనందం, ఐక్యతల సమ్మేళనం, తెలంగాణ ఆడబిడ్డల పూల సంబురం బతుకమ్మ పండుగ అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సద్దుల బతుకమ్మ సందర్భంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

***గుర్రంపోడ్ :*** గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద సైజుల్లో ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. చిన్న పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు. రాత్రి నాల్గవ వార్డ్ వీధిలో బతుకమ్మలను పెట్టి మహిళలు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడారు. బతుకమ్మలకు పూజలు నిర్వహించి, చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



గుర్రంపోడ్ మండలం చామలేడు గ్రామంలో సోమవారం రోజున



ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద సైజుల్లో ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. చిన్న పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు. సాయంత్రం గ్రామపంచాయతీ దగ్గర బతుకమ్మలను పెట్టి మహిళలు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడారు. బతుకమ్మలకు పూజలు నిర్వహించి, అనంతరం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## సిపిఐ జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకటరెడ్డి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సిపిఐ జాతీయ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆ పార్టీకి చెందిన నాయకులు సోమవారం హైదరాబాదులోని బి.ఎన్.రెడ్డి నగర్ లో పల్లా ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మండల కన్వీనర్ బుర్ర శేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు ఈదుల భిక్షం రెడ్డి, మల్లేష్ తదితర నాయకులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# సరస్వతి అవతారంలో దుర్గామాత దర్శనం



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన దుర్గామాత సోమవారం సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పిల్లలకు నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, కందుకూరి అంబేద్కర్, భక్తులు పాల్గొన్నారు.



**హుజూర్‌నగర్ టౌన్ :** పట్టణంలో వేంచేసియున్న స్వయంవక్త శ్రీకనక దుర్గమ్మ దేవాలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా దేవాలయంలో తమ చిన్నారులకు విద్యాభ్యాసం చేయించుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు నరగిరినాధుని నరసింహాచార్యులు, స్వామి నరసింహా రావు, ఉప్పల సత్యం, వెన్న తిరుపారెడ్డిపద్మ, మాశెట్టి అనంతరాములు, కామిశెట్టి శేషగిరి,అన్నమయ్య భజన బృందం, కనకదుర్గా సేవాసమాజం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమపూజ

**హుజూర్‌నగర్ టౌన్ :** మున్సిపాలిటి పరిధిలోని సీతారాంనగర్ 25వ వార్డులో



దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, చండీ యాగం, అన్నదానం వంటి కార్యక్రమాలను సోమవారం చేపట్టడం జరిగింది. చండీయాగంలో శివకృష్ణలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ మోహన్‌బాబు ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదానానికి సహకరించిన కోతి సాయిశరణిసంపత్‌రెడ్డి, సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, విగ్రహదాత అంజి, ఎస్ఐ మోహన్ బాబును సన్మానించారు. కార్యక్రమంలో బచ్చలకూరి బాబు, జక్కుల మల్లయ్య, జక్కుల శంభయ్య, వేముల వరలక్ష్మి, వల్లపుదాసు కృష్ణగౌడ్, దగ్గుపాటి బాబురావు, కుక్కడపు మహేష్, శ్రీధర్‌గౌడ్, పగిడి నాగేంద్రబాబు, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, ఓర్సు వెంన్న, తోట ఉపేందర్, వెన్నం శ్రీను, ములకలపల్లి రాము, తురక రమేష్, పండగ లోకేష్, వెన్నం నరసింహారావు, వెన్నం రవికుమార్, ధనమూర్తి పాల్గొన్నారు.



**నార్కెట్‌పల్లి :** మాంద్ర గ్రామంలో సోమవారం లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారు సరస్వతి అలంకరణతో దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నృసింహచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిపజూ, నవగ్రహ మండపం, అమ్మవారికి అష్టోత్తర శతనామావళి పూజ, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం బట్టు కృష్ణయ్య పార్వతమ్మ, ఆగు యాదయ్య జ్యోతి దంపతులు విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవాని మాత మాలధారణ స్వాములు తరాల శ్రీనివాస్, మల్లెబోయిన రామలింగయ్య, మల్లెబోయిన సత్తయ్య, గురిజ సాయిశివ, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, యాళ్ళ భూపతిరెడ్డి, విద్యార్థులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**యాదగిరి కొండ :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం



అనుబంధ ఆలయమైన పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతి దేవీగా భక్తులకు దర్శనం, సోమవారం ఉదయం ప్రాతఃకాల పూజ అర్చనలు పారాయణాలు శ్రీదేవీ మూల మంత్ర జపం మధ్యాహ్నం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ నీరాజన మంత్ర పుష్పములు తీర్థప్రసాద వినియోగం జరిగినాయి. సాయంకాలం 7నుండి నవావరణ పూజ చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చనలు మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ స్వరూప సువాసిని పూజ మంత్రపుష్పములు తీర్థప్రసాద వినియోగం జరిగినాయి. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు, పురోహితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

**కోదాడ :** దేవి శరన్నవరాత్రులు భాగంగా కోదాడ పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు



చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద సోమవారం అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పలుచోట్ల జరిగిన అన్నదాన కార్యక్రమాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు పిసిసి డెలిగేటు మెంబర్ లక్ష్మీనారాయణ రెడ్డి అదేవిధంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ప్రారంభించారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో 8వ రోజు



సోమవారం రోజున ఆశ్వీజ శుద్ధ సప్తమి మూలా నక్షత్రం అమ్మవారి అవతారం శ్రీ సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయమునకు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శనం చేసుకోవడం జరిగింది వారికి శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు దంపతులను ఘనంగా శాలువాతో సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దుండిగాల శివ చిమిట ఆంజనేయులు మిండే మణిదీప్ నక్క అఖిల్ బంటు వెంకటయ్య బంటు శివ గువ్వల శ్రీను వెంకటమ్మ రేణుక శ్రీకాంత్ అఖిల్ వరుణ్ లక్ష్మమ్మ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని ఆటపాటలతో ఘనంగా జరుపు కున్నారు. రంగురంగు పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ లను ఒకచోట ఉంచి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. సద్దులను చేసి నైవేద్యం సమర్పించారు. గౌరమ్మను పెట్టి పూజించారు. బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**కోదాడ :** బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కోదాడ బాలు ఉన్న





త పాఠశాలలో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాలలో సోమవారం జరిగిన సద్దల బతుకమ్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి, కమిషనర్ రమాదేవి, మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ, చింతకుంట్ల మంగమణి లక్ష్మీనారాయణరెడ్డితో పాటు మహిళలతో బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ కోలాటం చేస్తూ మహిళలందరినీ ఉత్సవ పరిచారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరు బతుకమ్మ అని, ఆ బతుకమ్మ పండగ గురించి రాబోయే తరాలకు తెలిసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ఘనంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిందని తెలిపారు. బతుకమ్మ తల్లి దీవెనలతో రాష్ట్రంతో పాటు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలు సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

**కోదాడ :** బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కోదాడ బాలు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాలలో సోమవారం జరిగిన సద్దల బతుకమ్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి, కమిషనర్ రమాదేవి, మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ, చింతకుంట్ల మంగమణి లక్ష్మీనారాయణరెడ్డి తో పాటు మహిళలతో బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ కోలాటం చేస్తూ మహిళలందరినీ ఉత్సవ పరిచారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరు బతుకమ్మ అని, ఆ బతుకమ్మ పండగ గురించి రాబోయే తరాలకు తెలిసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ఘనంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిందని తెలిపారు. బతుకమ్మ తల్లి దీవెనలతో రాష్ట్రంతో పాటు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలు సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

**మునుగోడు :** మునుగోడు మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ వేడు



కలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న కుటుంబ సభ్యులు ఎంతో ప్రతిష్టాత్మకంగా సిద్ధం చేసిన బారి సద్దుల బతుకమ్మతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వివిధ రకాల పూలతో అలంకరించి, సద్దులతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మను పండుగ ప్రాంగణానికి తీసుకువచ్చి మహిళలతో కలిసి ఆడిపాడారు. సాంప్రదాయ గీతాలు పాడుతూ రంగురంగుల వాతావరణంలో బతుకమ్మ చుట్టూ ఉత్సాహంగా ఆడిన దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు మిర్యాల వెంకన్న కుటుంబాన్ని అభినందించారు. కుటుంబ సభ్యులు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడం పట్ల గర్వంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య

కోదాడ, మేజర్‌న్యూస్ : విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డిఏలు, హెల్త్ కార్డులు, పిఆర్‌సిని వెంటనే మంజూరు చేయాలన్నారు. పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని, పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు అన్నారు. ఈ సందర్భంగా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం గత ఏడాదికాలంగా చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికను సభ్యులు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, విద్యాసాగర్ రావు, హనుమారెడ్డి, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య,ఖలీల్ అహ్మద్, ఇక్బాల్, వీరారెడ్డి, హమీద్ ఖాన్, వరప్రసాద్, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

<u>నూతన కార్యవర్గం ఎన్నిక</u>

కోదాడ నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అదేవిధంగా కోశాధికారిగా టి.వీరబాబు, అసోసియేట్ అధ్యక్షుడిగా వి.జానయ్య, ఉపాధ్యక్షులుగా యజ్ దాని, భ్రమరాంబ, సహాయ కార్యదర్శిగా, భూపాల్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీగా హాజీ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా డి.వెంకట్ రెడ్డి, శంభయ్య, తిరుపతమ్మ, పబ్లిసిటీ కార్యదర్శిగా బిక్షంలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి వ్యవహరించారు అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు.

## బీఎస్పీ నూతన జిల్లా అధ్యక్షుడిగా గంధమల్ల లింగస్వామి

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్గొండ జిల్లా బీఎస్పి సెంట్రల్ రాష్ట్ర స్థాయి సమావేశం నకిరేకల్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రము శేఖర్ పాల్గొని యాదాద్రి భువనగిరి జిల్లా బీఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులుగా మూటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన గంధమల్ల లింగస్వామిని బీఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం లింగస్వామి మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు బడుగు బలహీన వర్గాల రాజాధికారం ధ్యేయంగా బీఎస్పి పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తగ్గిన జీఎస్టీ బోర్డులు ప్రతి దుకాణంలో ఏర్పాటు చేయాలి

### కొడారి వెంకటేష్, వినియోగదారుల సంఘం అధ్యక్షులు

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఇటీవల కేంద్ర ప్రభుత్వం, వివిధ వస్తువులపై తగ్గించిన జీఎస్టీ వివరాలను తెలిపే బోర్డులను అన్ని దుకాణాల్లో ఏర్పాటు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు (ప్రిన్స్ మెడికల్ హాల్, అపోలో ఫార్మసీ) దుకాణాలను సందర్శించి, తగ్గించిన జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) బోర్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సుమారు 400 రకాల వస్తువుల పై తగ్గించిన జీఎస్టీ, సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చిన కారణంగా పాత నిల్వ ఉన్న వస్తువులను దుకాణదారులు తగ్గించిన జీఎస్టీ ప్రకారమే అమ్మకాలు జరుపాలని, లేనిచో వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1915, లేదా వాట్సాప్ నెంబర్ 8800001915కి పిర్యాదు చేయాలని ఆయన కోరారు. పిర్యాదు చేసిన వివరాలు కేంద్ర ప్రభుత్వానికి చేరుతాయని ఆయన అన్నారు. పాత స్టాక్ విషయంలో వచ్చే నష్టాన్ని దుకాణాల యజమానులు లేదా కంపెనీ యాజమాన్యాలు భరించాలని ఆయన అన్నారు. ప్రతి రోజు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, తగ్గిన జీఎస్టీ వివరాలు తెలుసుకొని, తగ్గిన జీఎస్టీ ప్రకారం వస్తువులను కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ సెస్సురివ్యూ మీటింగ్

### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి గ్రంథాలయ సెస్సు రివ్యూ మీటింగ్ జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అధికారి భాస్కర్ రావు అధ్యక్షతన ఆయన ఛాంబర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధికారి, జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి అధికారి, మున్సిపల్ కమిషనర్లు భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, మోత్కూరు, చౌటుప్పల్, పోచంపల్లి మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భాస్కర్ రావు మాట్లాడుతూ గ్రంథాలయ సెస్సు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో వసూలు చేసిన ఇంటి పన్నుల నుండి 8 శాతం ఖచ్చితముగా గ్రంథాలయల వారి పిడి ఎకౌంట్లో జమ చేయవలసిందిగా ఆదేశించారు.

## ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి

### – కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, చింతపల్లి మాజీ జడ్పీటిసి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని ముత్యాలమ్మ, పెద్దమ్మ తల్లి దేవాలయాలలో ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలనీ ఆయన అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని తెలిపారు.ప్రజలందరూ ముత్యాలమ్మ, పెద్దమ్మ తల్లి కృపతో సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దెంది వినోదమ్మ జంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నక్కనమోని పరమేష్, సిమర్ల కృష్ణ యాదవ్, అనంతుల శ్రీకాంత్, నక్కనమోని లక్ష్మణ్, నక్కనమోని మల్లేష్, శివర్ల శ్రీను, వరికుప్పల శివ, అల్వాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : గత 8 రోజులుగా దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నాలుగో వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం విగ్రహ దాత చెక్కల. జంగయ్య (స్కూల్ అసిస్టెంట్), కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు, పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రచ్చబండ దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారికి ఈరోజు ఉదయం ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్ నగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి 8వ రోజు సరస్వతి దేవిగా ప్రత్యేకంగా ఆలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మాల్ మార్కెట్ లోని శ్రీ గాయత్రి పీఠం ఆధ్వర్యంలో అమ్మవారికి 8 వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు సరస్వతి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయము హెూమ కార్యక్రమాలు చేసినట్లు శ్రీ గాయత్రి పీఠం వ్యవస్థాపకులు, వేద బ్రాహ్మణులు క్రొవ్విడిసత్య సాయి బాబా శాస్త్రి తెలిపారు. తక్కలపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం పక్కన అమ్మవారిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముద్దం రవి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు. కురుమేడు గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి దేవిగా దుర్గ మాతను ప్రత్యేకంగా అలంకరించారు మాజీ ఎంపీటీసీ కుంభం. శ్వేతా శ్రీశైలం దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. వివిధ మండపాల వద్ద నిర్వాహకులు పూజలు, హెూమాలు, ప్రసాదాలు, అన్నదానాలు ఏర్పాటు చేశారు.

## గ్రామ డప్పు కళాకారులకు 51 డప్పులను బహూకరించిన సామ సవేందర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని డప్పు కళాకారులకు 51 డప్పులను గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి సోమవారం బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు, ఆప్యాయతలకు ముగ్ధుడనై గ్రామంలోని డప్పు కళాకారులకు చేయూతనందించాలనే సదుద్దేశంతో వారికి డప్పులను బహూకరించడం జరిగిందని వారు తెలిపారు. ఉపాధ్యాయుని బృహత్తర దాతృత్వాన్ని గ్రామస్తులు కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ ధర్మాలపు వెంకటమ్మ,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గాడుదుల రజిత లింగరాజు, మాజీ సర్పంచ్ ఇరుగు లింగమ్మ, మాజీ ఉపసర్పంచులు ఇరుగు వీరస్వామి,ధర్మారపు రాములు,ఇరుగు సాలయ్య, గ్రామ ప్రజలు ధర్మారపు మహేష్, కోమ్మనబోయిన అశోక్, సూరారపు శ్రీను,దంతాల శ్రీను, కొంగల భిక్షం,ఇరుగు నాగయ్య, పెద్ద మేతరి కంచనపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం వృద్ధుల అగచాట్లు

### – వృద్ధాప్యంలోనూ కష్టాలే – పెన్షన్ కోసం కష్టాలే

ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పోస్టాఫీసు వద్ద పింఛన్ కోసం వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పింఛన్ బుక్కులు లైన్‌లో పెట్టి ఉదయం నుంచే గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ఎండలో,వర్షంలోనూ క్యూలో నిలబడి తమ వంతు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చాలామంది వృద్ధులు వయసు పైబడిన వారు,కర్రల సాయంతో నడుస్తూ పోస్టాఫీసు చేరుకుని కూర్చునే చోటు లేక నేలపైనే కూర్చుని తమ వంతు కోసం నిరీక్షిస్తున్నారు. కొందరు అలసటతో గోడలకే ఆనుకుని నిలబడుతున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ పథకం వృద్ధులు,దివ్యాంగులు,విధవలకు ఎంతో ఉపయుక్తంగా మారుతున్నా. పంపిణీ విధానంలో సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ వృద్ధులు ఇంతగా అగచాట్లు పడకుండా, పింఛన్‌ను ఇళ్ల వద్దకే వచ్చి అందించేలా లేదా నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేసే విధానం మరింత మెరుగుపరచాలి అని కోరుతున్నారు. ప్రభుత్వం, పోస్టల్ అధికారులు ఈ సమస్యను గమనించి వృద్ధులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రేమ సేవా సదనం ఆధ్వర్యంలో

## బతుకమ్మ వాయనాల పంపిణీ


ఆలేరు, మేజర్‌న్యూస్ : ప్రకృతిని ప్రేమించే, మనసును, నీటిని శుభ్రం చేసే ఆనందాల పండుగగా బతుకమ్మ పండుగను ఆలేరులో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరులోని స్థానిక పెద్ద వాగు వద్ద మహిళలకు వాయనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ యాలాద్రి లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో మహిళలు భక్తి శ్రద్ధలతో పూజించే పెద్ద పండుగ బతుకమ్మ బంతి,చేమంతి,గునుగు,తంగేడు తదితర పూలతో బతుకమ్మను సజీవంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం సమాజంలో చక్కటి స్ఫూర్తిని కలిగిస్తుంది అని అభినందించారు. బండిరాజుల శంకర్,సంస్థ ఫౌండర్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావ్,డైరెక్టర్ మహమ్మద్ కుర్శీద్ పాషా,మాజీ సర్పంచ్ సందుల సురేష్,మాజీ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి,జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వాయనాలు పంపిణీ చేశారు.

## మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం పొందిన సాయి కృష్ణారెడ్డి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంకు చెందిన గుర్రం మోహన్ రెడ్డి–స్వరాజ్యం దంపతుల కుమారుడు గుర్రం సాయి కృష్ణారెడ్డి ఆదివారం ప్రకటించిన గ్రూప్–2లో మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం సాధించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. గ్రూప్ 2లో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు, గ్రూప్ 3 లో 29వ ర్యాంకు, గ్రూప్ 4లో 20 ర్యాంకు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రథమ ర్యాంకు సాధించగా ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం సాధించడం, అతని మేధశక్తి పట్ల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, కిరాణా అసోసియేషన్ సభ్యులు, కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో గ్రూప్1 ద్వారా డిప్యూటీ కలెక్టర్ పోస్టు సాధించడం లక్ష్యమని కృష్ణారెడ్డి తెలిపారు.

### స్వర్ణగిరిలో వైభవంగా

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి ఆలయంలో సోమవారం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పాత: కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛరణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి తీసుకువచ్చి స్వామివారిని మని మాయ శోభహిత స్వర్ణ భరణాలతో పరిమళభరిత పుష్పమాలతో శోభాయ మానంగా అలంకరించి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వర్ణగిని క్షేతం కడు రమనీయంగా వెలుగొందుతున్నది ఉత్సవాలలో ఎనిమిదవ రోజు శ్రీ పద్మావతి అమ్మవారిని పాలు పెరుగు వంటి విశేష ద్రవ్యాలతో అభిషేకించారు. అమ్మవారిని విద్యాలక్ష్మిగా అలంకరించి ఆలయంలోని లక్ష్మీ మండపంలో కొలువుదీర్చి సకల అనంతరం అమ్మవారికి విలువ దళాలతో అర్చన చేశారు. విశ్వేశ్వరుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పితామరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి ఆనంద పరవశులైనారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి సమక్షంలో అక్షరాభ్యాసం నిర్వహించారు అంతేకాకుండా ప్రతిరోజు స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్నప్రసాధన వితరణలో భాగంగా సోమవారం సుమారుగా 300 మందికి పైగా భక్తులు పాల్గొని నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు అదేవిధంగా సాయంత్రం విద్యాలక్ష్మి అమ్మవారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు గోవింద నామస్మరణలతో మేలతాల మృదంగ మంగళ ధ్వనుల మధ్య సి స్వామి వారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు ఉత్సవ సేవ అనంతరం విద్యాలక్ష్మి అమ్మవారిని దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీపక్ కాంతుల మధ్య ఉయ్యాలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అదేవిధంగా సోమవారం కూడా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఆయుధ పూజ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట కొండపైన తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది ఘనంగా ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జి.బాబురావు, ఇన్స్పెక్టర్ కే.శేషగిరిరావు, ఆలయ అధికారులు ఏఈఓలు కృష్ణ, రఘు, నవీన్, హెూంగార్డు, ఎస్పీఎఫ్, ఆలయ సిబ్బంది ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# స్వామివారి సేవలో శ్రీ శ్రీ శ్రీపాదరాజ మఠం పీఠాధిపతి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం శ్రీ శ్రీ శ్రీపాదరాజ మఠం పీఠాధిపతి శ్రీ సుజయనిధి తీర్థ ముల్బాగల్ వీరు, వీరి బృందం దర్శించుకున్నారు. వీరికి ఆలయ సాంప్రదాయ ప్రకారంగా ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికి వీరికి బ్రేక్ దర్శనం సమయంలో దర్శన ఏర్పాట్లు చేసి. అనంతరం ఆలయ ముఖ మండపం నందు వేద పండితులచే వేదా ఆశీర్వచనము చేసినారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఆత్మకూరు మండలం పల్లెపహాడ్ గ్రామంలోని వివిధ పార్టీల నుండి యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ చేరిన ఓర్సు దుర్గయ్య, సారయ్య, నాగరాజు సాంబ, గణేష్, నవీన్, ప్రవీణ్, మచ్చగిరి, రాజేందర్, శేఖర్, చందు, దాసు సారయ్య, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగు తుందని ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ శివరామ ఆలయములో నెలకొల్పిన దుర్గామాత దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులలో అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ, పురోహితులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సుభిక్షం, సమాజ శాంతి కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారు సరస్వతి దేవి రూపం సందర్భంగా విద్యార్థులకు పెన్నులను అందజే శారు. అదే విధంగా గోంగోరిగూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ 8 వార్సికోత్సవ సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అవతారాన్ని పురస్కరించుకొని కమిటీ ఆహ్వానం మేరకు గంగోరిగూడెం గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీనీ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పానుగంటి విజయ్ అధ్వ ర్యంలో గ్రామస్థులు, భవాని స్వాములు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, మొగుదాల నరసింహ, పెరుమాళ్ళ రాజీవ్, ఆలయ అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్ చారి, నాయకులు గురీజ రామచంద్రం, చాపల శ్రీను, గోసుకొండ లింగయ్య, సురిగి చలపతి, బోలుగురి నరసింహ, ఉప్పునూతల రమేష్, తిరుపాటి వెంకన్న, ఈదులకంటి కైలాసం, రెవెల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# ప్రత్యేక వైద్య శిబిరం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజిషన్ డాక్టర్ రాహుల్ శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించారు. ఎస్ఎన్‌పిఏ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో రోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం 105 మంది రోగులు వైద్య సేవలు పొందారు. రోగులకు అవసరమైన మందులు అందజేసి, అనారోగ్య సమస్యలపై తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో మండల వైద్య అధికారిణి డాక్టర్ నర్మద, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన రాపోలు యాదగిరి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : శ్రీ నీలకంఠ రామస్వామి ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి ఆధ్వర్యంలో శివన్నగూడలో యువతకు మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాపోలు యాదగిరి హాజరై కబడ్డీ జట్టులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. గెలిచిన విజేతలకు నగదు బహుమతి దాత రాపోలు యాదగిరి ప్రథమ బహుమతి 15000, ద్వితీయ బహుమతి 7500, తృతీయ బహుమతి 3500 జట్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరి రెడ్డి, చిట్యాల రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి మేతర్ యాదయ్య, ఊరిపక్క మహేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలం నరసింహ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : శివన్నగూడ రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ బలం నరసింహ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సొసైటీ నుండి రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి నూతన రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సొసైటీ ఆధ్వర్యంలో సూపర్ మార్కె ట్, ఫంక్షన్ హాల్, పెట్రోల్ బంక్ నిర్మించడానికి పాలకవర్గ సభ్యులు అంగీకార సం తకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రంగినేని యాదగిరిరావు, సీఈఓ బండి మధుకర్ గౌడ్, కిరణ్, వెంకటేష్, రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



సూర్య



# ఎంపీటీసీ, జెడ్పీటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**- జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. అధికా రులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన, ప్రభుత్వ పథకాలకు సంబం ధించిన హోర్డింగులు, కటౌట్లు, పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేం దుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డిఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

# గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేలో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# ప్రజలను వీధికుక్కల భారి నుండి రక్షించాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మండలంలోని దాసారం గ్రామంలో వీధికుక్కలు గత కొంతకాలంగా ప్రజలపై దాడి చేస్తున్నాయని సోమవారం ఒకేరోజు ఆరుగురు వ్యక్తులపై దాడిచేశాయని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఆదిమల్ల బాబురావు తెలిపారు. ప్రజలను వీధికుక్కల భారి నుండి రక్షణ కల్పించాలని సంబంధిత అధికారులను కోరారు.

# పాత కక్షలను మనసులో పెట్టుకుని.. యువకుడి హత్య..

**- మాతంగి మధుతో ఫోన్‌కాల్ చేయించి ప్లాన్‌ప్రకారం..**

**- గొడ్డళ్లు, కత్తులతో యువకుడిని నరికిచంపిన నింధితులు**

**- 12 మంది నింధితులపై కేసు నమోదు..**
**పది మంది అరెస్టు రిమాండ్**

**- పరారీలో మరో ఇద్దరు నింధితులు**


**- స్కూటీ, మూడు మోటార్ సైకిళ్లు, మూడు కత్తులు, రెండు గొడ్డళ్లు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం**

**- కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహా**

**- పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తాం**



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహా




శివకుమార్‌ను చంపేందుకు వినియోగించిన గొడ్డళ్లు, కత్తులు

సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ ః పాత కక్షలను మనసులో పెట్టుకుని ఓ యువకుడిని అతికిరాతకంగా గొడ్డళ్లు, కత్తులతో నరికి చంపారు. నింధితులందరిపై కూడా రెండేసి పైనే ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. అంతేకాకుండా నింధితులందరూ కూడా క్యాటరింగ్, టిఫిన్ సెంటర్లలో, పెయింటింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగించేవారు. యువకుడి భార్య ఫిర్యాదుతో సూర్యాపేట రూరల్ పోలీసులు 12 మంది నింధితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలను ఎస్పీ నరసింహ వెల్లడించారు. సుమారు ఐదేళ్ల క్రితం సూర్యాపేట పట్టణానికి చెందిన పెద్ది లింగస్వామి, చారగండ్ల శివకుమార్‌పై హత్యాయత్నం చేశారు. అప్పట్లో నింధితుడు పెద్ది లింగస్వామిపై పోలీసులు కేసు నమోదుచేశారు.

అప్పటి నుంచి లింగస్వామి శివకుమార్‌పై కక్ష పెంచుకున్నాడు. ఎలాగైన శివకుమార్‌ను అంతమొందించాలని మనసులో పెట్టుకున్నాడు. సెప్టెంబర్ 26న పూలసెంటర్‌లో లింగస్వామి, శివకుమార్‌ల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.

**రౌడీ షీటర్ మాతంగి మధుతో హత్యకు ప్లాన్..**

శివకుమార్‌ను ఎలాగైనా హత్యచేయాలని లింగస్వామి తన స్నేహితుడైన రౌడీ షీటర్ మాతంగి మధు అలియాస్ కర్రె మధు, వారి స్నేహితులైన సూర్యాపేట పట్టణానికి చెందిన చెవుల నరేష్, జక్కి సత్తి అలియాస్ టిప్పర్ సత్తి, కేసారం గ్రామానికి చెందిన బాషిగుంపుల సతీష్, సూర రామచంద్రు అలియాస్ వైఎస్, తాళ్లగడ్డకు చెందిన నేరెళ్ల శ్రీరాములు అలియాస్ శ్రీరామ్, అన్నాదురైనగర్‌కు చెందిన గువ్వల తరుణ్ అలియాస్ కిట్టు, అయిటిపాముల గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటేష్, సూర్యాపేట పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన జెల్ల ఉదయ్, జేజేనగర్‌కు చెందిన జక్కి అనిల్, వర్రె రామకష్ణ,లు సూర్యాపేట జిల్లా కేంద్రంలో వివిధ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. లింగస్వామి ముందుగా మధుతో మతుడు శివకుమార్‌కు ఫోన్ కాల్ చేయించాడు. అర్జంట్‌గా కుసుమవారిగూడెం వైన్ షాప్ ఎదురుగా ఉన్న విజయ్ షాపు దగ్గరకి రావాలని అక్కడికి వస్తే వేరే మాట్లాడేది ఉందని రమ్మని పిలిచాడు. మతుడు శివకుమార్ సరిగ్గా రాత్రి 10 గంటల సమయంలో అక్కడికి చేరుకున్నారు. శివకుమార్ అక్కడికి చేరుకుని మధుతో మాట్లాడుతుండగా.. అప్పటికే మాటువేసి ఉన్న మధు స్నేహితులు గొడ్డళ్లు, కత్తులతో విచక్షణారహితంగా నరికిచంపారు. పరారీలో ఉన్న నింధితులను సోమవారం కేసారం గ్రామంలో కొంతమందిని, అన్నాదురైనగర్‌లో మరికొంతమంది నింధితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. నింధితుల్లో 10 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని.. మిగిలిన ఇద్దరిని కూడా త్వరలో పట్టుకుని రిమాండ్‌కు తరలిస్తామన్నారు.మతుడి భార్య అఖిల ఫిర్యాదుమేరకు సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బాలునాయక్ కేసు నమోదుచేశారు. ఎస్పీ పర్యవేక్షణలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ జి రాజశేఖర్‌లు కేసును చేధించారు. కేసు చేధించిన సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలునాయక్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో ఏఎస్పీ రవిందర్‌రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలునాయక్, సిబ్బంది శ్రీను, ప్రతాప్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.